## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA






హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల   బుధవారం 18 సెప్టెంబర్ 2024   పేజీలు : 4 వేల : 2.00


## ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జన
# ముగిసిన ప్రక్రియ



**మన వార్త** ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జన ప్రక్రియ ముగిసింది. వేలాది భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ఎన్టీఆర్ మార్గ్లోని నాలుగో నంబర్ క్రేన్ వద్ద బడా గణేశుడిని నిమజ్జనం చేశారు. అంతకుముందు ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక ఈ ఉదయం ప్రారంభమైన మహా గణపతి శోభాయాత్ర వైభవంగా సాగింది. మధ్యాహ్నానికి హుస్సేన్సాగర్ వద్దకు చేరుకుంది. ఈ శోభాయాత్రలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో శోభాయాత్ర మార్గంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. హుస్సేన్ సాగర్ లో నీరు ఎక్కువగా ఉండడంతో తొలిసారి ఖైరతాబాద్ మహా గణపతి పూర్తిగా మునిగాడు.

# మెట్రోలో ఫుల్ రష్



**మన వార్త** హైదరాబాద్ లో గణేష్ నిమజ్జనోత్సవం జోరుగా జరుగుతోంది. ట్యాంక్ బండ్ వద్ద జరిగే నిమజ్జనాన్ని చూసేందుకు నగరవాసులు పెద్దఎత్తున తరలివస్తున్నారు. దీంతో ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలు జన సందేహంతో కిక్కిరిసిపోయాయి.మరోవైపు ట్యాంక్ బండ్ వద్ద జరిగే నిమజ్జనోత్సవాలను చూసేందుకు పెద్దఎత్తున జనం తరలి వస్తారని ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుండగా.. మెట్రో కూడా అదనపు సర్వీసులు నడుపుతోంది. అయితే.. రోడ్లపై రద్దీ అధికంగా ఉండటంతో మెట్రో రైలు ద్వారా ట్యాంక్ బండ్ వెళ్లేందుకు నగరజనం ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో అన్ని రూట్లలో మెట్రో రైళ్లన్నీ ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. ముఖ్యంగా ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ వద్ద విపరీతమైన రద్దీ నెలకొంది. అంతకంతకు జనం ఎక్కువ వస్తుండటంతో మెట్రో అధికారులు చేసేదేం లేక స్టేషన్ గేట్లను మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రతి పది నిమిషాలకు ఒకసారి గేట్లను ఓపెన్ చేసి..కొంతమందిని లోపలికి పంపుతున్నారు. క్యూలో నిమిషాల కొద్ది వేచి చూడాల్సి వస్తుండటం..పైగా రద్దీ పెరుగుతుండటంతో మెట్రో అధికారులతో ప్రయాణికులు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలోనే పరిస్థితి కంట్రోల్ తప్పుతుందని మెట్రో అధికారులు పోలీసులకు సమాచారం అందించాల్సి వచ్చింది.

## భూమిలేని నిరుపేదల బ్యాంకు
# ఖాతాల్లో ఏడాది 12 వేలు




**మన వార్త** ఈ ఏడాది నుంచి భూమిలేని నిరుపేదల బ్యాంకు ఖాతాల్లో ఏడాది 12 వేలు వేస్తామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఇవాళ ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో రెండో విడుత దళిత బంధు మంజూరు పత్రాలను డిప్యూటీ సీఎం లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. నిరంకుశ రాచరిక పరిపాలన నుంచి తెలంగాణ రాష్ట్రం ప్రజాస్వామ్య పరిపాలనలోకి వచ్చినందున ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం చేసిన ఈ ప్రకటనను వ్యతిరేకించిన వారు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించినట్టే. అవుతుందన్నారు.సెప్టెంబర్ 17 దినోత్సవం విషయంలో భిన్నాభిప్రాయాలు ఉన్న పార్టీల నాయకులు ప్రజా ప్రభుత్వం ప్రకటించిన ప్రజాపాలన దినోత్సవాన్ని స్వాగతించాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టబోతున్నామని చెప్పారు. ఇప్పటికే భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు ఆరు లక్షల రూపాయలు ఇతర లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వ అందిస్తుందన్నారు. రైతులకు రుణమాఫీ, పంటల బీమా, రైతు బీమా, సబ్సిడీ విద్యుత్తు అందించడంతో పాటు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సోలార్ వ్యవసాయ పంపు సెట్లు తీసుకొస్తున్నామని వివరించారు. మధిర నియోజకవర్గం సిరిపురం గ్రామాన్ని సోలార్ వ్యవసాయ పంపు సెట్ల ఏర్పాటుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని తెలిపారు. సోలార్ విద్యుత్తు వ్యవసాయం పంపు సెట్ల వినియోగానికి పోగా మిగిలిన కరెంటును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దీని ద్వారా రైతులకు అదనపు ఆదాయం వస్తుందన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వాములు చేసే విధంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందన్నారు. సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడానికి స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకుల ద్వారా ప్రభుత్వమే రుణాలు ఇప్పిస్తుందని చెప్పారు.

## హైదరాబాద్‌లో రికార్డ్ స్థాయిలో గణేష్ లడ్డూ వేలం పాట



**మన వార్త** తెలుగు రాష్ట్రాల్లో కనీవినీ ఎరుగని రీతిలో హైదరాబాద్‌లో రికార్డ్ స్థాయిలో గణేష్ లడ్డూ వేలం పాట జరిగింది. సెప్టెంబర్ 16వ తేదీ సోమవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన గణేష్ లడ్డూ వేలంలో రూ. 1.87 కోట్లు పలికింది.గతేడాది లడ్డూ వేలం రూ. 1.25 కోట్లు పలికింది.గత ఏడాది ధరతో పోలిస్తే ఇప్పుడు రూ. 62 లక్షలు పెరిగింది. కొనుగోలుదారుడి పేరును పండుగ నిర్వాహకులు విడుదల చేయలేదు. కొన్ని సంవత్సరాలుగా తెలంగాణలో గణేష్ చతుర్థి వేడుకల్లో కీర్తి రిచ్‌మండ్ విల్లాస్ లడ్డూ అత్యంత ఖరీదైనదిగా మారింది. 2022లో లడ్డూ రూ. 60 లక్షలకు వేలం వేయబడింది.కాగా, సెప్టెంబర్ 17వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటలకు జరగనున్న బాలాపూర్ గణేష్ లడ్డూ వేలంపాటపై ఇప్పుడు అందరి దృష్టి నెలకొంది. గతేడాది బాలాపూర్ లడ్డూ రూ. 27 లక్షలు పలుకగా తుర్కయాంజాల్ గ్రామానికి చెందిన దాసరి దయానంద్ రెడ్డి కొనుగోలు చేశారు. గణేష్ చతుర్థికి వేలం ప్రధాన హైలైట్, ఈ సంవత్సరం వేలంపై అంచనాలు భారీగా ఉన్నాయి.

## జర్నలిస్టులకు ఇంటి స్థలాల సమస్యను
# వెంటనే పరిష్కరించాలి




**మన వార్త** మహబూబాబాద్ జిల్లాలోని ఏజెన్సీ మండలాల జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, వక్కాగృహాల సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం హైదరాబాద్?లో రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ జిల్లాలో అనేక ప్రాంతాల్లో 1/70 చట్టం అమల్లో ఉన్నందున జర్నలిస్టులకు ఇంటి స్థలాలను అందించడం లేదని, సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఐజేయూ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గందసిరి రవి పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## వరంగల్ నగర అభివృద్ధిపై
## మా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి




**మన వార్త** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా వరంగల్ లో ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారిత్రాత్మక వరంగల్ నగర అభివృద్ధిపై మా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని కాకతీయులు పాలించిన గొప్ప చరిత్ర ఉన్న వరంగల్ నగరాన్ని తెలంగాణకు రెండవ రాజధానిగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు.వరంగల్ నగరాన్ని హైదరాబాద్ కు ధీటుగా అభివృద్ధి చేయబోతున్నామన్నారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17వ తేదీకి ఒక ప్రత్యేకత ఉందన్న మంత్రి... హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనమైన సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం గా నిర్వహించాలని కాంగ్రెస్? ప్రభుత్వం నిర్ణయించిదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలనా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. ఎందరో మహానుభావుల త్యాగాలు పోరాటాల ఫలితంగా ఈ విజయం సాధించుకున్నామంటూ.. ఆ త్యాగదనులందరికీ నివాళులర్పించారు. వరంగల్ నగరం వరద ముంపునకు గురికాకుండా వరద నీరు సాఫీగా వెళ్లడానికి నాళాలను నిర్మిస్తున్నామన్నారు. జిల్లాలో నిరాధారణకు గురైన చారిత్రాత్మక కాకతీయ కాలంనాటి గుడులను పునరుద్ధరించి ధూప దీప నైవేద్యాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.గత ప్రభుత్వం వరంగల్ లో నిర్మించ తలపెట్టిన కాళోజీ కళా క్షేత్రానికి శంకుస్థాపన చేసి గాలికి వదిలేసింది. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కళాక్షేత్రం పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు.

## వినాయకుని లడ్డూను సొంతం రవి- ప్రవళిక దంపతులు



**(గంభీరావుపేట సెప్టెంబర్ 17 మన వార్త ప్రతినిధి)**

ఆధ్వర్యంలో వినాయక నవరాత్రుల నిమజ్జనం రోజున లడ్డు వేలం పాటలో 40,116 వినాయకుని లడ్డూను సొంతం చేసుకోవడం జరిగింది వారికి ఆ వినాయకుని కృప ఎల్లవేళలా తోడుగా ఉండాలని కోరుకుంటున్నాం.సుగురి రవి ప్రవళిక వారి కుటుంబ సభ్యులకు వినాయకుని కృప ఉండాలని కోరుకుంటున్నాంనవరాత్రుల నిమజ్జనం రోజున లడ్డు వేలం పాటలో 40,116 వినాయకుని లడ్డూను సొంతం చేసుకోవడం జరిగింది వారికి ఆ వినాయకుని కృప ఎల్లవేళలా తోడుగా ఉండాలని కోరుకుంటున్నాం.సుగురి రవి ప్రవళిక వారి కుటుంబ సభ్యులకు వినాయకుని కృప ఉండాలని కోరుకుంటున్నాం

## అహ్మదీపూర్ గ్రామంలో జాతీయ సమైక్యత దినోత్సవం




**గజ్వేల్ సెప్టెంబర్ 17,(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ గజ్వేల్ ఎమ్మార్వో శ్రావణ్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ కుమారస్వామి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ కుమారస్వామి మాట్లాడుతూ సెప్టెంబర్ 17, 1948లో హైదరాబాద్ రాష్ట్రానికి స్వాతంత్ర్యం సిద్ధించినప్పటికీ.. ఆంద్ర లో విలీనం అయినప్పటి నుండి తెలంగాణ వివక్షకు గురైందన్నారు అలుపెరుగని పోరాటంతో, అమర వీరుల త్యాగలతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, అమరవీరుల త్య ఫలితం నేటి తెలంగాణ రాష్ట్రం అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు , కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులు గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## డిసిఎం వ్యాన్ ఒనర్స్ నూతన కమిటీ నియామకం..



**జమ్మికుంట, సెప్టెంబర్ 17( మన వార్త ప్రతినిధి):**

డిసిఎం వ్యాన్ ఒనర్స్ సంఘ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జమ్మికుంట, ఇళ్ళందకుంట, వినవంక మండలాలకు చెందిన డిసిఎం వ్యాన్ ఒనర్స్ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పొగంటి మల్లయ్య,అధ్యక్షులుగా శ్రీనివాస్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి దేవేందర్,ఉపాధ్యక్షులు సంతు, కార్యదర్శిగా సుధాకర్, కోశాధికారిగా మల్లారెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ ప్రతిష్టకు పాటు ఎలాంటి సమస్యలు ఎదురైనా పరిష్కార దిశగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘ కమిటీకి, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## హెల్పింగ్ హాండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేటమండలంలోని మర్తన్నపేట గ్రామంలో ఉన్న హెల్పింగ్ హాండ్స్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని వద్ద ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన ఇట్టి వైద్య శిబిరాన్ని ప్రజలు, యూత్ కలిసి ప్రారంభించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 81 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, ఐ డ్రాప్స్ అందజేశారు. 25 మంది రోగులను కంటి ఆపరేషన్స్ కీ ఎంపిక చేయడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, పేదలకు వైద్యసేవలు అందిస్తున్న ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి బృందాన్ని స్థానికులు అభినందించారు.కార్యక్రమంలో , హెల్పింగ్ హాండ్ యూత్ సభ్యులు, ఎల్వి ప్రసాద్ ఆసుపత్రి సిబ్బంది వై రాజ్ కుమార్, ఏ.నాగరాజు, ఓ. సాయి కుమార్, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆశ్రమ విద్యార్థులకు పండ్లు పంపిణీ..



**జమ్మికుంట,17( మన వార్త ప్రతినిధి):**

మాజీ రాజ్యసభ సభ్యులు వోడితల రాజేశ్వరరావు సతీమణి శారదా దేవి వర్ధంతి సందర్భంగా సాయి మానసిక దివ్యాంగుల పాఠశాలలో విద్యార్థులందరికీ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. భోజనంతో పాటుగా పండ్లు, స్వీట్స్,, మజ్జిగ, తదితర పదార్థాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఆటోనగర్ యూనియన్ ప్రెసిడెంట్ పరంకుశం కృష్ణ స్వామి దంపతులు, డాక్టర్ బుచ్చిబాబు , సంతోష్, ప్రముఖ వ్యాపారవేత్త శ్రీముక్క బాబాన్న తో పాటు పాఠశాల వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు ఆశ్రమ సిబ్బంది పిల్లల తల్లిదండ్రులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.ఆశ్రమ అభివృద్ధికి చేయూతనిస్తున్న వోడితల కిషన్ రావు,వోడితల శ్రీనివాస రావు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు ఆశ్రమ వ్యవస్థాపకులు బుచ్చి రాములు తెలియజేశారు.

## ప్రజాపాలన లో జెండా ఆవిష్కరణ దినోత్సవ వేడుకలు



**గంభీరావుపేట సెప్టెంబర్17నవార్త ప్రతినిధి**

కాంగ్రెస్ అధ్యక్షులు యుండి హమీద్ అద్వార్యంలో కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ఇ రోజు గంభీరావుపేట గాంధీ చౌక్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు,సందర్భంగా వారు మాట్లాడుతూ 1947 వ సం,,న భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా మన తెలంగాణ మాత్రం నిజాం నిరంకుశ పాలన కొనసాగింది, 1948 సెప్టెంబర్ 17 న నాటి దేశ తొలి ప్రధాని కాంగ్రెస్ పార్టీ నాయకులు పండిత్ జవహర్లాల్ నెహ్రూ గాంధీ తెలంగాణ పై ప్రత్యేక చొరవ తీసుకొని రాజాకార్ల ఆగడాలను అరికట్టి తెలంగాణ తల్లి సంకెళ్ల నుండి విముక్తి చేయడం భారత దేశం లో విలినం చేయడం జరిగింది,తదానంతరం గత పదేళ్లుగా తెలంగాణ ప్రజలకు పిడలా మళ్లీ దొర గడీల పాలన దాపురించింది, ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెచ్చి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ఎన్నికతొ దొర గడీలను బద్దలుకొట్టి ఇ రాష్ట్రన్ని ప్రజా పాలనగా ఏలువడి జరుగుతుంది, కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రజలు ఆనందంగా ఇ రోజు ప్రజా పాలన జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది అంటూ, ఇ రాష్ట్ర ప్రజానికానికి పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు హమీద్ తెలిపారు,ఇ కారిక్రమానికి, హమీద్ తో పాటు పట్టన అధ్యక్షులు పాపగారి రాజు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రాంచెంద్రారెడ్డి పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ శంకర్ సినియర్ నాయకులు ఎర్ర నర్సయ్య ,జంగం రాజులు, పెద్దవేని మల్లయ్య,బంగ్లా రాజు గౌడ్ కొక్కు రాజం, యుండి యదుల్లా, దెశెట్టి రాజశేఖర్, అన్నం కృష్ణమూర్తి, చెంద్రంయదవ్,గుడికాడి కుమార్, లక్కం నాంపల్లి,భుక్య విఠల్, మరియు తదీతరులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ తో రైతులకు ఎంతో ప్రయోజనం జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 17( మన వార్తా ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రెండు రోజుల పాటు రైతుల కోసం ఏర్పాటు చేసిన అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. సోమవారం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి కలెక్టర్ ప్రకాశం స్టేడియంలో ఏర్పాటు చేసిన అగ్రికల్చర్ స్టాల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎకరం,రెండు ,మూడు ఎకరాలతో పాటు ఒక సెంటు భూమి ఉన్న రైతులు సైతం లక్ష రూపాయల వరకు ఆదాయం పొందడం ఎలా అనేది ఈ ఎగ్జిబిషన్ ద్వారా అవగాహన కల్పిస్తారని తెలిపారు. రైతులు ఎన్ని పనులు ఉన్నా ఈ ఎగ్జిబిషన్ ను తిలకించి అవగాహన పొందాలని సూచించారు. అగ్రికల్చర్,హార్టికల్చర్, డిఆర్డిఏ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ఎంతో ఆకర్షణగా నిలిచాయని, అధికారులు సైతం అన్ని అంశాలను రైతులకు కూలంకషంగా వివరిస్తున్నారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధిలోకి తేవడమే లక్ష్యంగా జిల్లాలో సరికొత్త విధానాలను ప్రవేశపెడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఇలాంటి అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ను జిల్లాలో తొలిసారిగా ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ ను అభినందించారు. రైతులు తక్కువ ఆదాయంతో పంటలను సాగుచేసి, ఎక్కువ ఆదాయం పొందే విధానాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, రైతులు,వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత..




**-స్వచ్ఛతపై ప్రతిజ్ఞ....**

**జమ్మికుంట, సెప్టెంబర్ 17( మన వార్త ప్రతినిధి):**

పరిసరాలు పరిశుభ్రంగా వుంటేనే ఆరోగ్యంగా ఉంటారని మునిసిపల్ అధికారి హెల్త్ అసిస్టెంట్ మహేష్ అన్నారు.స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్ స్వచ్ఛతపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మునిసిపల్ అధికారి హెల్త్ అసిస్టెంట్ మహేష్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా పరిశుభ్రత కోసం మీరు మరియు మీ కుటుంబ సభ్యులతో, మీ ఇంటి చుట్టు ప్రక్కల వారితో కలిసి ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకుంటే అనారోగ్యాల భారిన పడకుండా ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు అని సూచించారు.పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతగా అని చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, సదానందం, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవ వేడుకలు..



**జమ్మికుంట, సెప్టెంబర్ 17( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట పట్టణం మండలంలో ప్రజాపాలన సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ వేడుకలు ఘనంగా జరిగాయి.పట్టణ పోలీస్ స్టేషన్ లో సిఐ రవి, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రమేష్ బాబు, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ రాజేశ్వరరావు, వ్యవసా మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి మల్లేశం,ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీడీవో భిమేష్,సహకార సంఘం కార్యాలయంలో చైర్మెన్ సంపత్,అడ్తిదారుల సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు రాజేశ్వరరావు,ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాలలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో అయా కార్యాలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలనా దినోత్సవం...





**ప్రభుత్వ జూనియర్ కళాశాల**

**గంభీరావుపేట సెప్టెంబర్17మన వార్త ప్రతినిధి**

కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీధర్ జెండా ఆవిష్కరణ జెండా ఆవిష్కరణ చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది ఈ కార్యక్రమం లో అధ్యాపకులు నాంపల్లి, గజానంద్, లింగం, పాపారావు, కవిత, సంతోష,భానుప్రకాష్,రాజు విజయ్, శ్రీనివాస్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచతంత్ర యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం...






**వరంగల్, సెప్టెంబర్17( మన వార్త ప్రతినిధి)**

వరంగల్ లోని చింతల్ లో గల జ్యోతి బసు నగర్ లో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పంచతంత్ర యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం జ్యోతిబసు నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మరియు యూత్ అధ్యక్షులు గడ రమేష్ ల ఆధ్వర్యంలో కమిటీ సభ్యుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలనుండి జ్యోతి భాషు నగర్ లో ఎంతో ఘనంగా భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటూ గణనాథుని దీవెనలు పొందుతున్నమని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పెద్దపెల్లి నరేష్,వీరయ్య, లక్షమయ్య, దేవేందర్,వినయ్, శ్రవణ్,నాగరాజు, నగేష్, శివతేజ,సిద్ధార్థ,దినేష్, అవినాష్, నాని,మధులు పాల్గొన్నారు

# బియ్యం అందజేసిన స్నేహితులు...



**శంకరపట్నం,సెప్టెంబర్ 17(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన మబ్బు పోచయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుమారుని స్నేహితులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూదరి తిరుపతి, పూదరి రాము,గూళ్ల నాగరాజు, పాలెపు సాగర్ తదితరులు ఉన్నారు.

## రెజిమెంటల్ బజార్ లో ప్రధానమంత్రి మోడీ పుట్టిన రోజు వేడుకలు



**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, సెప్టెంబర్18,(మనవార్త)**
సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 74 వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఓబీసీ మహంకాళి జిల్లా సిటీ ఈసి మెంబర్ జిత్తుగుప్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ కొంతం దీపిక హాజరై మోడీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వీరవర్ధన్ గౌడ్,సురేష్, నరేందర్,రామచందర్,బలరాం,రాహుల్,రాజు గుప్త,రవి,భాస్కర్ పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన వేడుకలు...



**జమ్మికుంట,సెప్టెంబర్17( మన వార్త ప్రతినిధి )**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు జమ్మికుంట పట్టణంలోని బిజెపి కార్యాలయం దగ్గర కార్యకర్తలతో కలిసి మల్లేష్ జాతీయ జెండా ఎగరవేసారు. అనంతరం నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి శ్రేణులు కేక్ కట్ చేసి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ భారత్ దేశానికి 1947 ఆగస్టు 15 వ తేదిన స్వాతంత్రం వచ్చి దేశం మొత్తం సంబరాలు జరుపుకుంటే తెలంగాణ ప్రాంతం (హైదరాబాద్ సంస్థానం) ఆనాడు నిజాం నవాబు పరిపాలనలో ఉన్నదని గుర్తు చేశారు. నిజాం రాజు తన ప్రత్యేక సైన్యాన్ని (రజాకార్) ఏర్పాటు చేసుకొని దానికి కాసిం రజ్వి అనే ఒక నరరూప రాక్షసుడిని నాయకుడిని చేసి అతని ఆధ్వర్యంలో తెలంగాణలో మహిళ పైన అత్యాచారాలు చేయడం, మహిళలను వివస్త్రలను చేసి బతుకమ్మ ఆడించడం, దోపిడీలు చేయడం, చిన్న పెద్ద తేడా లేకుండా క్రూరంగా హింసించడం జరిగిందని గుర్తు చేశారు. నిజాం దుర్మార్గపు పరిపాలనకు వ్యతిరేకంగా ఎంతో మంది ఉద్యమించి అమరులు అయ్యారని అన్నాడు. ఆనాడు భారత దేశ హెూంశాఖ మంత్రిగా ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో నిజాం రాజు ఈ ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఈరోజు స్వేచ్ఛ వాయులు పిలుస్తున్నారంటే దానికి కారణం సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క కృషి అని, అతనిని తెలంగాణ ప్రజలు ఎప్పుడూ స్మరించుకోవాలని మల్లేష్ సూచించారు. జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాం పరిపాల నుండి ఈ ప్రాంత ప్రజలకు విమోచనం జరిగిన.ఈరోజును రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్సవాలు జరిపించకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ఆనాటి టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఏర్పడితే తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా జరుపుతామని చెప్పి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత,టిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో వుండి అధికారిక ఉత్సవాలు జరపకుండా ఈ ప్రాంత ప్రజలను అవమానపరచారని ఆక్రోసించారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వాని సెప్టెంబర్ 17 న అధికారికంగా ఉత్సవాలు జరిపించాలని డిమాండ్ చేశాడని, కానీ అతను ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ విషయాన్ని విస్మరించడం దురదృష్టకరమని అన్నారు. గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రెండు కూడా ఎంఐఎం పార్టీకి భయపడి, కొన్ని వర్గాల సంతృస్టికరణ కోసం తెలంగాణ ప్రజలను అవమానించారని నాయకులు తీవ్రంగా ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, అప్పం మధు యాదవ్, మోతే స్వామి, ఇటికాల స్వరూప, మేక సుధాకర్ రెడ్డి, ఠాగూర్ రాకేష్, మోడెం రాజు, పత్తి జనార్దన్ రెడ్డి, ఉడుగుల రవికుమార్, గర్రెపల్లి నిరుప రాణి, ఎండి రజియా, రాపర్తి ప్రవీణ్, మాదాడి సమ్మిరెడ్డి, ముకుందం సుధాకర్, అప్పల రవీందర్, కొండపర్తి ప్రవీణ్, ఉడుగుల మహేందర్, తాళ్లపల్లి తిరుపతి, యాంసాని సమ్మయ్య, కేశ స్వరూప, కనమల లక్ష్మి, కోండ్ల సులోచన, మిల్ పూరి రాజు, మోతే అర్జున్, వోల్లాల రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవం గా జరపాలి సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, సెప్టెంబర్18,(మనవార్త)**
సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రస్థానంలో అత్యంత కీలకమైన రోజు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లోతైన ఆలోచన చేసి ఈ శుభ దినానికి ప్రజా కోణాన్ని జోడిస్తూ "ప్రజా పాలన దినోత్సవం" గా జరపాలని నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజా పాలన దినోత్సవం.. ఈ నిర్ణయం నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష. వారి ఆలోచన. నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి. ఈ నిర్ణయాన్ని ఎవరైనా తప్పుపడితే వారిది స్వార్థ ప్రయోజనమే అవుతుంది తప్ప ప్రజాహితం కాబోదు" అని అన్నారు. తెలంగాణ భౌగోళిక స్వరూపం బిగించిన పిడికిలి మాదిరిగా ఉంటుంది. ఆ పిడికిలి పోరాటానికి సంకేతం. తెలంగాణలో అన్ని జాతులు, కులాలు, మతాలు కలిసికట్టుగా ఉంటాయన్న సందేశం అందులో ఇమిడి ఉంది. ఈ ఐక్యతను, ఈ సమైక్యతను దెబ్బతీసే విధంగా సెప్టెంబర్ 17 ను కొందరు వివాదాస్పదం చేయడం మంచిది కాదు" అని ముఖ్యమంత్రిగారు హితవు పలికారు.జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా,సంక్షిప్త నామాన్ని టీజీగా మార్చడం, సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ, గద్దర్ పేరిట అవార్డులు, మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరును ఖరారు చేయడం వంటి తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనానికి చేపట్టిన అనేక చర్యలను ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు.ఎందరో మహనీయుల త్యాగఫలం మన తెలంగాణ. పరిపాలనలో, ప్రతి నిర్ణయం సందర్భంలో వారి త్యాగాలు మాకు గుర్తుంటాయి. నాలుగు కోట్ల ప్రజల సంక్షేమమే గీటురాయిగా పాలన ఉంటుంది. తెలంగాణ ప్రజలే ఈ రాష్ట్ర ప్రస్థానానికి నావికులు. వారి ఆలోచనలే మా ఆచరణ. వారి ఆకాంక్షలే. మా కార్యాచరణ" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## గణేష్ నిమజ్జనం సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, సెప్టెంబర్18,(మనవార్త).**
గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్విఘ్నంగా సాగేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ట్యాంక్‌బండ్ వద్ద నిమజ్జన ప్రదేశాలను వారు పరిశీలించారు. నిమజ్జన ప్రక్రియ ముగిసే వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. నిమజ్జన ప్రదేశాల్లో అమర్చిన క్రేన్స్ వద్ద పరిస్థితులను ముఖ్యమంత్రి పరిశీలించారు. క్రేన్ డ్రైవర్స్, ఇతర సిబ్బందితో మాట్లాడారు. మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకునేలా సిబ్బందికి మూడు షిఫ్టుల్లో విధులు ఉండేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. నిమజ్జనం కోసం వచ్చిన భక్తులను పలకరించారు. అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ముఖ్యమంత్రి వెంట పలువురు ప్రజా ప్రతినిధులతో పాటు జీహెచ్ఎంసీ మేయర్, కమిషనర్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ ఇతర అధికారులు ఉన్నారు.

## రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా
# కర్ర అనిల్ కుమార్ రెడ్డి నియామకం



**హైదరాబాద్, సెప్టెంబర్17( మన వార్త ప్రతినిధి )**
తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్గా కర్ర అనిల్ కుమార్ రెడ్డి ని నియమించినట్లు రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ ఎలిమినేటి సుమన్ రెడ్డి నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి సంఘాల ఐక్యవేదిక అభ్యున్నతికి తోడ్పడుతానని, రెడ్డి కులస్తులకు అండగా నిలుస్తానని అన్నారు. ఈ సందర్భంగా నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్డినాయకులు, యూత్ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ ను సన్మానించిన జాతీయ మాల మహానాడు సంఘం



**గోదావరిఖని, సెప్టెంబర్17( మన వార్త ప్రతినిధి )**
గోదావరిఖని మండల కేంద్రంలో భాగంగా స్థానిక గోదావరిఖని ఏసీఎంఓ గా పదోన్నతి పొందిన సింగరేణి ఏరియా హాస్పిటల్ నిర్వాహకుడు డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ కు పూలమాలవేసి శాలువా కప్పి సన్మానించిన జాతీయ మాల మహానాడు సంఘ నాయకులు .ఈ కార్యక్రమం అధ్యక్షుడు మాలెం మధు ఆధ్వర్యంలో టౌన్ అధ్యక్షుడు పిట్టల వెంకటి కొండ కుమార్ ,కత్తెర మల్ల రమేష్, మద్రి ఐలయ్య ,దేవీ లక్ష్మి నరసయ్య, నంది నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లలరద్దుకోసం బ్లాక్ జయప్రదం చేయండి




**–సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్...**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 17( మన వార్తా ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెంసీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ కార్మిక వ్యతిరేకి లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 23వ తారీకు రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు అఖిలభారత కమిటీ పిలుపుమేరకు పాటించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కార్మికులకు పిలుపునిచ్చారు.కేంద్రబిజెపి ప్రభుత్వం కార్మికహక్కులను కాలరాసే లేబర్ కోడ్ లను 2022 సెప్టెంబర్ 23న పార్లమెట్ లో ప్రవేశపెట్టన రోజును బ్లాక్ డే గా జరిపి కార్మికపోరాటాలను ఉదృతం చేయాలని కోరారు.లేబర్ కోడ్ లు కార్మిక హక్కుల కు ఉరితాళ్ళు అని పెర్కొన్నారు.పెట్టుబడి దారులకు,యాజమాన్యాలకు లాభాలు సమకూర్చటం కోసమే లేబర్ కోడ్ లు బిజెపి తెచ్చిందని భాస్కర్ తెలిపారు.ఇప్పటికే ప్రైవేటీకరణ,సరళీకరణ విధ్ధానాలవలన కార్మికుల పనిభద్రతకోల్పోయారని,వేతన భద్రత లేదని శ్రమదోపిడి మరిత పెరిగింజని ఈచర్యలవలన కార్మికులు తీవ్రస్ధాయిలో నష్టపోతున్నారని సీఐటీయూ పేర్కొన్నది.కాంట్రాక్టు కార్మికులు,నాన్ పర్మినెంట్ ఎంప్లాయిస్ సమస్యలపై దశలవారిపోరాటలను కార్మికుపనికేంద్రాల వరకు తీసుకెళ్ళాలనిపిలుపునిచ్చారు.కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ వ్యవస్ధఅనేది అదునిక బానిస సంస్ధగా సీఐటీయూ అభివర్ణించారు.కాంట్రాక్టు వ్యవస్థను రధ్ధుచేయాలని డిమాండ్ చేశారు.సరళీకృత ఆర్ధిక విధానాల ఫలితంగా సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయని అన్నారు .సమరశీల పోరాటాలద్వారానే సమస్యలు పరిష్కారంఅవుతాయని కాబట్టి కార్మికులను పోరుబాట పట్టించాలనిపిలుపునిచ్చారు.కార్మిక హక్కులకోసం నిరంతరం పనిచేసిన సిపిఎం జాతీయప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి,బెంగాల్ మాజి ముఖ్యమంత్రి బుద్దదేవ్ భట్టాచార్య మరణంపట్ల సీఐటీయూ సంతాపం ప్రకటించింది.సమావేశానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి అధ్యక్షత వహించగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శులు జె.వెంకటేష్, బి.మధు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్,నాయకులు జి.పద్మ,యం వి అప్పారావు,అర్జున్,నర్సారెడ్డి గద్దలశ్రీను,దొడ్డా రవి,వీరన్న ,వెంకటరాజు,కె.సత్య తదితరలు పాల్గొన్నారు.